గాలివీడులో గాలివాన బీభత్సం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఉదయమంతా ఎండ కాచి ఉక్కబోయగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పెనుగాలులు వీచాయి. పట్టంలో పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఎస్సీ బాలుర హాస్టల్ వద్ద విద్యుత్ పోల్ ఒక పక్కకు ఒరిగి కూలడానికి సిద్ధంగా వుంది. దీంతో పట్టణంలో పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. మరో వైపు తాసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న మరుగుదొడ్ల పైకప్పు రేకులు గాలికి ఎగిరిపోయాయి. గేటు కోదండ రామాల యంలో ముఖద్వారం వద్ద రక్షణ గేటు గాలికి

2 లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 19 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

ఘనంగా వరల్డ్ ఓరల్ హెల్త్ డే

విశాలాంధ్ర-కడప: వరల్డ్ ఓరల్ హెల్త్ డే మార్చి 20 సందర్భంగా డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రాం వారిచే నిర్వహించే వివిధ నోటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో ప్రభుత్వ దంత వైద్య కళాశాల కడప వారు పాల్గొన్నారు. దీన్ని పురస్కరించుకొని అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాము. అందులో భాగంగా వాకతాన్ నిర్వహించాము. పుచ్చిన పళ్ళ సమస్యలు, దంతాల సంరక్షణతో పాటు గుట్కా, ఖైని, పొగాకు, మందు మొదలగునవి అరికట్టే విధానం మరియు ప్రాథమిక దశలో రోగనిర్ధారణ చేయగలిగిన పరికరాలు గురించి క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన కల్పించాము. నోటి ఆరోగ్యం, శరీర ఆరోగ్యం ఎలా సంరక్షించుకోవాలో ముందుగా దంత వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వాళ్ళకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా స్లోగన్, రైటింగ్, పెయింటింగ్, డెంటల్ ఫోటోగ్రఫీ నిర్వహించాం. ఏప్రిల్ 9న వాకతాన్ మహవీర్ సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు సాయంత్రం 6గంటల నుంచి 7 గంటల మధ్యలో నిర్వహించాము. దీనిలో యూ జీ, పిజి దంత వైద్య విద్యార్థులు, స్టాఫ్ పాల్గొన్నారు.

2 లో

రక్షణ కొరవడి.. జబ్బుపడి!

ప్రజారోగ్యాన్ని పరిరక్షించే పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కరవైంది. ఆరోగ్యాన్ని పణంగా విధులు నిర్వహిస్తున్న వారికి కష్టాలు తప్పడం లేదు. మున్సిపల్ అధికారులు ఎన్నో ఏళ్లుగా కార్మికుల ఆరోగ్య పరి రక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే ఉన్నారు. చాలా మంది కార్మి కులు అనారోగ్యంతో అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా చర్మ, శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

- విశాలాంధ్ర - జమ్మలమడుగు

- ఇబ్బంది పడుతున్న పారిశుద్ధ్య కార్మికులు
- చర్మ, శ్వాసకోశ వ్యాధులతో సతమతం
- పట్టించుకోని పురపాలక సంఘం అధికారులు

అరకొర సిబ్బందితోనే..

పట్టణంలో అన్ని రకాల రోడ్లు సుమారు 75.41 కి.మీ ఉండగా మురుగు కాలువలు దాదాపు 80 కి.మీ. మేర ఉన్నాయి. 13442 వేల నివాసాల్లో దాదాపు 55743 జనాభా నివాసం ఉంటున్నా రు. గృహ, వాణిజ్య సముదాయాల నుంచి రోజూ సగటున 22 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది 85మందే ఉన్నారు. వీరిలో 4మంది శాశ్వత, మిగతా 81 మంది కాంట్రాక్టు కార్మికులే. పుర వీధులు, రహదారులు శుభ్రం చేసి, చెత్త సేకరించి వాటిని తరలించే వీరికి మాస్కు, చేతులకు గ్లౌజులు, కాళ్లకు బూట్లు ఉండటం లేదు.

పట్టణం: జమ్మలమడుగు
వార్డులు: 20
వీధులు : 92
జనాభా: 55743
పారిశుద్ధ్య కార్మికులు: 85

దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందవద్దు

- ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలో ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందవద్దని, త్వరలోనే పోలీసులు దొంగతనాలను అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు నెహ్రూ రోడ్డులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

2 లో

బద్వేల్ ఫాతిమా చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-బద్వేలు: ఫాతిమా మాత పుణ్యక్షేత్రం నందు పరిశుద్ధ సిలువ మార్గం యాత్ర పరిశుద్ధ అంథోని వారి చర్చి నుండి టౌన్ మెయిన్ రోడ్డు వరకు పరిశుద్ధ సిలువ మార్గం వేషధారణ యేసుక్రీస్తు పిలాతు బటులు అందరు వేషధారణతో

2 లో

ఉప ముఖ్యమంత్రి స్ఫూర్తితో రైతులకు అండగా నిలబడదాం

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పిలుపు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రైతులకు, ప్రజలకు అండగా నిలబడి ప్రధాన సమస్యలను పరిష్కరించి జనసేనపార్టీని బలోపేతం చేద్దామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన ఛైర్మన్

2 లో

అమాయకులను అరెస్టు చేస్తారా

- ఫారెస్ట్ అధికారులపై తిరగబడ్డ గ్రామస్తులు
- వాహనాలకు అడ్డగింత
- గ్రామంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత

విశాలాంధ్ర-మదనపల్లె: మండలం పొన్నేటిపాలెం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు చిక్కుకుని మృతి చెందిన చిరుత కేసులో అట వీ అధికారులు ఏమాత్రం విచారించకుండా

2 లో

అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు

- పిసిసిఎఫ్ చలపతిరావు

విశాలాంధ్ర-మదనపల్లె: అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని పిసిసిఎఫ్ చలపతిరావు హెచ్చరించారు. మదనపల్లె మండలం, పొన్నేటిపాళ్యం నందు బుధవారం చిరుత మృతి చెందిన సంఘటన తెలిసిందే.

2 లో

అమాయకులను అరెస్టు చేస్తారా

అమాయకులైన ముగ్గురిని అరెస్ట్ చేసి చేతుల దులుపుకున్నారని పోన్నేటిపాళ్యం గ్రామస్తులు ఆరోపించారు. ఇన్నాళ్లు ఉద్యోగం చేయని ఫారెస్ట్ సిబ్బంది చిరుత మృతితో తెగ హడావిడి చేస్తున్నారనగనారు. పై అధికారులకు సంజాయిషీ చెప్పుకోవడానికి 24 గంటలు కూడా గడవకముందే అమాయకులైన ముగ్గురిని విచారణకని పిలిచి అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. పోన్నేటిపాలెం గ్రామంలో చిరుత మృతి చెందిన ప్రదేశానికి శుక్రవారం పిసిసిఎఫ్ అధికారి చలపతిరావు ఫారెస్ట్ ఛీఫ్ కన్జర్వేటర్ సెల్వం, ఇతర అధికారులు వెళ్లి ప్రదేశాలను పరిశీలించారు. తిరుగు ప్రయాణంలో వారిని పొన్నేటి పాళ్యం గ్రామస్థులు అడ్డుకున్నారు. ఏ పాపం ఎరుగని మా వాళ్లను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని నిలదీశారు. వారు ఉచ్చులు వేసినట్లు ఆధారాలుంటే చూపాలని ఎదురుతిరిగారు. అరెస్ట్ చేసిన మా వాళ్లను విడిచి పెట్టకపోతే ఇక్కడి నుండి కదలనివ్వమని వాహనాలకు అడ్డుగా నిలబడ్డారు. సమాచారం అందుకున్న తాలూకా సిఐ కళా వెంకటరమణ, వన్ టౌన్ ఎస్ఐ ఎరిసావల్లి సిబ్బందితో పొన్నేటి పాలెం చేరుకుని గ్రామస్తులకు సర్ది చెప్పారు. అధికారులను అడ్డగించడం మరో నేరమౌతుందని, ఇలాంటి చర్యల వల్ల ఇంకా నష్టమే జరుగుతుంది తప్ప న్యాయం జరగదని సర్ది చెప్పారు. అయినా గ్రామస్తులు ససేమిరా అంటూ భీష్మించుకు కుర్చొన్నారు. అరెస్ట్ అయిన మా వారిని వదిలేవరకు ఇక్కడి నుంచి పంపించమని తెగేసి చెప్పారు. చివరికి సిఐలు కల్పించుకొని గ్రామంలో పదిమంది వచ్చారంటే స్టేషన్ కు వచ్చారంటే మాట్లాడి న్యాయం చేస్తామనడంతో అటవీ అధికారులను వెళ్లనిచ్చారు. అనంతరం పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయానికి చేరుకున్న గ్రామస్తులు ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చిరుత పులి ఉచ్చుకు చిక్కుకున్న విషయాన్ని తాము చెబితే తప్ప ఫారెస్ట్ అధికారులకు తెలియలేదన్నారు. ఎవరో వేసిన ఉచ్చుకు చిక్కుకొని ప్రాణాలతో విలవిలాడుతుంటే తామే అధికారులకు చెప్పామన్నారు. పులిని రక్షించేందుకు అవసరమైన సాధనాలతో రాకుండా తీరికగా వచ్చి గంటల తరబడి సమయాన్ని వృధా చేసి అటవీ అధికారులే మూగ ప్రాణాన్ని బలిగొన్నారని ఆరోపించారు. వారు చేసిన తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఆ అభాండాన్ని అమాయకులైన మా గ్రామానికి చెందిన గంగాధర్, రెడ్డప్పరెడ్డి వెంకటరమణారెడ్డి పై రుద్ది అకారణంగా వారిని అరెస్టు చేశారని వాపోయారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు చిరుత చనిపోతే గురువారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించి ఆ తరువాత గ్రామంలోని ఆ ముగ్గురిని పిలిపించి ఏమాత్రం విచారణ లేకుండా అరెస్టు చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. తాము ధర్నాలు రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తప్పుంటే తమ వారిపై చర్యలు తీసుకోమని తెలిపారు. ప్రాణాలతో ఉన్న చిరుతను కాపాడలేక గంటల తరబడి చోద్యం చూస్తూ చిరుత మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు గంటల వరకూ చిరుత ప్రాణాలతోనే ఉందని, ఎండవేడిమికి తట్టుకోలేక అల్లాడుతుంటే కనీసం నీటిని అందించే ఏర్పాటు కూడా చేతలేకపోయారని, దగ్గరుండి మరి చిరుతను చంపించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై మాత్రం చర్యలు లేవు. అమాయకులైన మావారిని మాత్రం అరెస్ట్ చేయడమేంటని నిలదీశారు. తాము న్యాయపోరాటం చేస్తామని, న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి స్ఫూర్తితో రైతులకు అండగా నిలబడదాం

పగడాల వరలక్ష్మిని సన్మానించడానికి శుక్రవారం మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మామిడి కాయల యార్డు సమీపంలో ఉన్న జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డును ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయానన్నారు. పెనుగాలుల వలన నష్ట పోయిన ఉద్యాన పంటతోటల రైతులకు నష్టపరిహారం మంజూరు చేసి ఆదుకుంటామన్నారు. జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు రైతు సమస్యలపై దృష్టి సారించాలన్నారు. జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తో రైతులు సమావేశం అయ్యేలా కృషి చేయాలని కోరారు. జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి పని చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పగడాల వరలక్ష్మి మాట్లాడుతూ మాది వ్యవసాయ కుటుంబం, నేను రైతు కుటుంబం నుంచి వచ్చానన్నారు. కూటమి ప్రభుత్వ సహకారంతో మామిడి కాయల యార్డును ప్రగతి పథంలోకి తీసుకువస్తామన్నారు. నా పైన అపారమైన నమ్మకం ఉంచి ఎంపిక చేసిన ఛైర్మన్ పదవికి న్యాయం చేస్తానన్నారు. ఛైర్మన్ పదవి రావడానికి సహకరించిన కృషి చేసిన మహనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు, పసుపులేటి హరిప్రసాద్ కు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కు, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి కి, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రకు, రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణికి తదితరులకు ఛైర్మన్ వరలక్ష్మి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి నిజాయితీ చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, గంధంశెట్టి దినకర్ బాబు, ఎద్దల అనంతరాయులు, మర్రి రెడ్డెయ్య, ఉత్తరాది శివకుమార్, కనుపర్తి శంకరయ్య, రాగిపాటి విజయ్ కుమార్ ఐదు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జనసేనపార్టీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం ఏర్పడింది.

అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు

- పిసిసిఎఫ్ చలపతిరావు

ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడంతో సమగ్ర విచారణ నిమిత్తం ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దర్యాప్తుకు ఆదేశించారు. అందులో భాగంగా పిసిసిఎఫ్ చలపతిరావు ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ సెల్వంలు శుక్రవారం మదనపల్లెకు చేరుకున్నారు. అనంతరం చిరుత మృతి చెందిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అనంతరం చలపతిరావు విలేకరులతో మాట్లాడుతూ జంతువులను వేటాడడం చటారీత్యా నేరమని, దీనిని ప్రజలందరూ గమనించాలని తెలిపారు. చిరుత మృతి చెందిన ప్రదేశంలో ఉచ్చు బిగించడాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. సాధారణంగా దుప్పులు, కణితలు, అడవి పందులు తిరిగే ప్రదేశంలో ఉచ్చు వేయలేదని, మరోచోట ఈ ఉచ్చు బిగించడం వెనక ఉన్న ఉద్దేశాన్ని దర్యాప్తులో తెలుసుకొంటామన్నారు. ఇక్కడ ఎందుకు ఈ ఉచ్చు వేశారు, దేనికోసం వేశారు, వారి ఉద్దేశ్యం ఏంటనే అనే కోణంలో దర్యాప్తును చేస్తున్నామని వివరించారు. వాస్తవంగా ఈ ప్రదేశంలో అడవి జంతువుల వల్ల పంటలు నష్టపోయిన దాఖలాలు కనపడడం లేదని, పైపెచ్చు అటవీ ప్రాంతంలోని నీటి సదుపాయం కూడా ఉందన్నారు. కావున అడవి జంతువులు పంట పొలాల వైపు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అయితే మరేదో ఉద్దేశించే అక్కడ ఉచ్చు బిగించారని, దానికి తగులుకొని చిరుత మృతి చెందిందని, దీన్ని తీవ్రంగా

పరిగణిస్తున్నామని సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరి వెంట సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఓ జయప్రసాదరావు, బీట్ అధికారులు తదితరులు ఉన్నారు.

రక్షణ కొరవడి.. జబ్బు పడి!

నెలకు రూ.17.85 లక్షలు వెచ్చిస్తున్నా..

పారిశుద్ధ్య నిర్వహణకు జమ్మలమడుగు పురపాలక సంఘం నెలకు రూ.17.85 లక్షలు వరకు ఖర్చు చేస్తోంది. సిబ్బంది జీతభత్యాలతో పాటు సామగ్రి కొనుగోలు చేసేందుకు బడ్జెట్ కేటాయిస్తోంది. పారిశుద్ధ్య కార్మికులకు ఏటా ఏకరూప దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు వంటివి ఇస్తుంటారు. ఇవి నాసిరకంగా ఉండటంతో కొన్ని రోజులకే అవి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయని సిబ్బంది వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితులు పై శ్రద్ధ తీసుకోవడం లేదు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవగాహన

కార్యక్రమాలు చేపట్టడం లేదు అని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గాలివీడులో

గాలివాన బీభత్సం

నేలకొరిగింది. అంతేగాక కదిరి - రాయచోటి ప్రధాన రహదారి పెట్రోల్ బంక్ వద్ద పెద్ద వృక్షం కొమ్మలు విరిగి రహదారికి అడ్డుగా పడ్డాయి. ఈదురు గాలుల సమయంలో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హోరుగాలితో జనం హడలెత్తిపోయారు.

బద్వేల్ ఫాతిమా చర్చిలో

గుడ్ ఫ్రైడే వేడుకలు

వైభవముగా జరిగినది అనంతరం సాయంత్రం 5.30 గంటలనుండి 8.00 గంటల వరకు సిలువ ముద్దు కార్యక్రమం జరిగింది విచారణ గురువులు రెవ. ఫాదర్ లక్కినేని ఆరోగ్యారాజ్, సహాయక గురువులు రెవ. ఫాదర్. నాగిపోగు రాజేంద్ర స్వాముల వారి ఆధ్వర్యంలో ఓసూరి విజయభాస్కర్ ఓవిఎస్ ప్రసాదువిశ్వాసులు భక్తి శ్రద్ధలతో పాల్గొని జయప్రదం చేసారు.

సాయికుమార్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-రాయచోటి: కడప డివిజన్ లోని సౌత్ సబ్ డివిజన్ రామాపురం సబ్ పోస్ట్ ఆఫీస్ లో గ్రామీణ డాక్ సేవక్ గా పనిచేస్తున్న సాయికుమార్(22) శుక్రవారం రాత్రి బైక్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సాయి కుమార్ పార్థివ దేహాన్ని జిడిఎస్ సర్కిల్ కార్యదర్శి ఏ.వెంకట్రామి రెడ్డి, కడప డివిజన్ కార్యదర్శి శోభన్ బాబు, జిడిఎస్ సురేష్, గోపి నాయక్, పవన్ కుమార్, మనోహర్, లవన్‌కుమార్ రెడ్డి, గంగాద్రి తదితరులు సందర్శించి నివాళు

లర్పించారు. సాయికుమార్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఘనంగా వరల్డ్ ఓరల్ హెల్త్ డే

అలాగే ఏప్రిల్ 17న గ్రూప్ టూత్ బ్రషింగ్ పద్ధతి, నోటి ఆరోగ్యం అవగాహన ఫ్లెడ్జి పాస్ మోబ్ వీటితో ప్రజల్లో దంత సంరక్షణ గురించి అవగాహన కల్పించాము. ఈ కార్యక్రమాలు జరిపించుటకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జోష్న మరియు అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ ప్రోత్సహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లీల కోఆర్డినేటర్ చేశారు డాక్టర్ శ్రీదేవి

అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ జోత్స్న, డాక్టర్ శంకర్, వాకతాన్ లో పాల్గొన్నారు.

వరసిద్ధిడి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీమోహన్, జనార్ధన్

విశాలాంధ్ర (పూతలపట్టు): కాణిపాకం స్వయంభ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని పలువురు ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కానుపాక ఆలయం వద్దకు చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ గారికి ఒంగోలు శాసనసభ్యులు దామర చర్ల జనార్ధన గారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయ ఏద ఆశీర్వదం మండపంలో వీరికి వేద పండితుల చేత వేద ఆశీర్వతం అందించగా ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వామివారి పట్టు వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండల టిడిపి అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, ఆలయ మాజీ చైర్మన్ మని నాయుడు ,టిడిపి నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందవద్దు

ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల లక్ష్మి నగర్ హౌసింగ్ బోర్డు కాలనీలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలో వరుసగా దొంగతనాలు జరగడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి ఇలాంటి దొంగతనాలు పట్టణంలో జరగలేదని తిరిగి ఇటీవల వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని, ఇదే విషయంపై స్థానిక పోలీసులు మరియు జిల్లా ఎస్పీతో మాట్లాడినట్లు తెలిపారు. త్వరలోనే ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి వరస దొంగతనాలను అరికడతామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఇలాంటి వరుస దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు అన్ని రకాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో దొంగతనాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టి అరికట్టేందుకు కృషి చేస్తామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వద్దిబాబు, జంబాపురం రామాంజనేయ రెడ్డి, తలారి రమేష్, కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ కుటుంబంపై బీజేపీ రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలి

- అత్తింజేరి

విశాలాంధ్ర -రాజంపేట: కాంగ్రెస్ పార్టీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కక్ష సాధింపు కుట్ర రాజకీయలు చేయడం దూర్మర్గం అని ఏపీసీసీ కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ అన్నారు. శుక్రవారం రాజంపేట ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ఎదుగుదలను జీర్ణించుకోలేక ప్రధాని నరేంద్ర మోడీ దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడిలను సొంత ఏజెన్సీలుగా వాడుకొని ప్రతిపక్షంపై అక్రమ కేసులు బనాయిస్తోందనీ అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకత్వాన్ని అణగదొక్కాలని చూస్తోందనీ, ప్రశ్నించే గొంతును నొక్కాలని బీజేపీ కుట్రలు చేస్తోందనీ తెలిపారు.

నేషనల్ హెరాల్డ్ ఆస్తులను స్వాధీనం చేయడాన్ని, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీ గారిపై ఈడి ఛార్జ్ షీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మనీ'నే లేని కేసులో మనీ ల్యాండరింగ్ జరిందని ఆరోపణలు చేయడం అత్యంత దారుణం అన్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధులను, దేశ మహోన్నత నేతలను, వారు చేసిన కృషిని బీజేపీ అవమానపరుస్తోందనీ ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని ఆలోచించారు. బీజేపీ చేస్తున్న నీచ రాజకీయాలకు, ప్రతీకార చర్యలకు ఇది నిదర్శనం అన్నారు. మీ వేధింపులకు మౌనంగా ఉంటూ మీ దుశ్చర్యలను చూస్తూ ఊరుకునేది కాదు కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ మీద మీరు చార్జిషీట్ వేయడం కాదు బీజేపీ మీద ప్రజలే ఛార్జ్ షీట్ వేసే సమయం దగ్గరపడిందనీ అన్నారు. మోదీ ప్రియ మిత్రులైన అదానీ, అంబానిలకు దేశాన్ని ఎలా దోచి పెడుతున్నారో ప్రజలకు అర్థం అయ్యింది అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న నీచ రాజకీయలు ఇకనైనా మానుకోవాలని హితావు పలికారు. మోడీకి ప్రజలు బుద్ది చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని హెచ్చరించారు. ఈ సమావేశం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి లింగం నాగేశ్వరావు, డీసీసీ అధికార ప్రతినిధి అహమ్మద్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-గాలివీడు: యువత క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని నూలివీడు కేంద్రంలో గత పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. పాఠశాలలో ప్రతీ విద్యార్థికి ఏదో ఒక క్రీడలోనైపుణ్యతను పెంపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని గుర్తుకు చేశారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.30000, ద్వితీయ బహుమతి రూ.20000 నగదును అందజేశారు. అనంతరం ప్రజలు నీటి సమస్య విద్యుత్తు గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, ప్రస్తుతం రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా నీటి సమస్య ఉన్న గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా, బోరుబావుల ద్వారా నీటిని అందిస్తున్నామని, ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరిద్ భాషా, మాజీ ఎంపీటీసీ భతుల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కేడెం లక్ష్మయ్య, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట శివారెడ్డి, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, నాగేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కారు - స్కూటరు ఢీకొని టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని మండల కేంద్రమైన రామాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు స్కూటర్ను ఢీకొని టీడీపీ కార్యకర్త పప్పిరెడ్డి ఇరగంరెడ్డి (50) మృతిచెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం హసనాపురం పంచాయతీ గొల్లపల్లికి చెందిన పప్పిరెడ్డి ఇరగం రెడ్డి రామాపురం వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపానికి రాగానే కడప నుంచి రాయచోటి వైపు వెళ్తున్న కారు స్కూటర్ ఢీకొంది ఇరగమ్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని మృతిని శవ పరీక్షకై లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శవ పరీక్ష అనంతరం బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-రామాపురం: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తుమ్మగింజల మహేస్విన్ పుట్టిన రోజు సందర్భంగా లయన్ ఆంజనేయులు ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లయన్ ఆంజనేయులు మాట్లాడుతు ఈ రోజు నా కుమారుడు తుమ్మగింజల మహేస్విన్ పుట్టిన రోజు సందర్భంగా ప్రజలకు ఉపయోగ పడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ప్రేమాలయం వృదాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ నిసాద్ రాంప్రవేశ్, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రేపు గోపనపల్లెలో గురుదేవర మహోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: గోపనపల్లె గ్రామం పూజారివాండ్లపల్లెలో రేపు గురుదేవర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెడకంటి కాపులలో అతిపెద్ద గురుదేవర నల్లాబత్తుని వారి గురుదేవర మహోత్సవం తమ వంశపారంపర్యంగా వస్తున్న సాంప్రదాయాన్ని అనుసరించి 40సంవత్సరాల తర్వాత నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం పూజారివాండ్లపల్లెలో పెద్దఎత్తున ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం విశేష పూజలతో ప్రారంభమై, భక్తులు మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఈ మహోత్సవానికి విచ్చేసే సందర్శకులకు అన్నప్రసాధాల వితరణ గావించడం జరుగుతుందన్నారు.

ఎస్ఆర్ఏం ట్రోఫీ 2025లో ప్రతిభ కనబరిచిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాల విద్యార్థులు కడపలోని కెఎస్ఆర్ఏం ఇంజనీరింగ్ కళాశాల వారు నిర్వహించిన ప్రతిష్ఠాత్మక కెఎస్ఆర్ఏం ట్రోఫీ 2025లో తమ విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలను ప్రకటించడానికి గర్వంగా ఉంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ అన్నారు. అత్యుత్తమ అథ్లెటిసిజం, జటు కృషి, పోటీ స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, మిట్స్ విద్యార్థులు వివిధ క్రీడా ఈవెంట్లలో అగ్రస్థానాలను సాధించారు అని అన్నారు. ఆ కళాశాలలో నిర్వహించిన బాస్కెట్‌బాల్ (మహిళలు), త్రోబాల్ (మహిళలు), కబడ్డీ (మహిళలు), టెన్నికాయిట్ (మహిళలు), బ్యాడ్మింటన్ (పురుషులు) పోటీలలో మొదటి స్థానంలో విజేత నిలిచి ప్రతిభ కనపరిచారని, చెస్ (మహిళలు) - రన్నరప్‌గా నిలిచారని ఆయన అన్నారు. ప్రతిభ కనపరిచిన ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, మంజు విక్రమ్‌లు అభినందనలు తెలియజేసారు. ఇటువంటి విజయాలు సంస్థకు కీర్తిని తీసుకురావడమే కాకుండా, భవిష్యత్ విద్యార్థులు క్రీడల ద్వారా శారీరక, మానసిక అభివృద్ధిలో చురుకుగా పాల్గొనడానికి స్ఫూర్తినిస్తాయి అని ప్రిన్సిపాల్ అన్నారు.

భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర- ముద్దనూరు: గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలం లోని అన్ని చర్చిల్లో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక సిఎస్ఐ, సిఎస్ఐ (ఎస్పిజి)ఆర్‌సిఎం చర్చిల్లో రెవరెండ్ డ్యానియేల్ వినయ్ కుమార్, రెవరెండ్ ప్రసన్న సంతోష్ కుమార్, ఫాదర్ మరిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆర్‌సిఎం చర్చి ఫాదర్ మరిరెడ్డి ఆధ్వర్యంలో పలు వేషధారణలతో పాత బస్టాండ్ వరకు సిలువ యాగం కార్యక్రమం నిర్వహించారు. మన్నా,హెబ్రోన్ ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చి, పులివెందుల రోడ్డు లోని సిఎస్ఐ (ఎస్పిజి) చర్చిలో క్రైస్తవులకు జ్యూస్ ఏర్పాటు చేశారు. సంఘ పెద్దలు, సంఘస్తులు, సిస్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో వైసీపీని బలోపేతం చేసుకుందాం

- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శెట్టిపల్లె గ్రామం తిమ్మక్కగారిపల్లెలో మాజీ జెడ్ పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి నివాసంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి కార్యకర్తలతో కలసి శ్రీకాంత్ రెడ్డి మమేకమై పార్టీ అభివృద్ధిపై చర్చించారు. జగన్ హయాంలో శెట్టిపల్లె గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ 60 కోట్లుకు పైగా లబ్ది చేకూరిందని ప్రజలు, కార్యకర్తలు గుర్తుకు చేశారు. శెట్టిపల్లె గ్రామంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పలు ఆలయాల నిర్మాణాలు, పక్కా గృహాలు, పాఠశాలల అభివృద్ధి, పెద్దబిడికిలో సెల్ టవర్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు ఎన్నో జరిగాయన్నారు. శెట్టిపల్లె కస్పాకు చెందిన మాజీ కోఆప్షన్ జాఫర్ ఖాన్ కుమారుని వివాహానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్ల అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

కడప ఉక్కు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువ

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అత్యంత వెనుకబడినటువంటి రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణము ఏర్పాటు అనే అంశము ఒకటి. ఇందుకు ప్రధాన కారణం. 2004 - 2009 మధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్‌ను కడప జిల్లాలోని జమ్మలమడుగు ప్రాంతంలో ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేసినారు, అందుకు అనుగుణంగా శంకుస్థాపన కార్యక్రమాలను కూడా నిర్వహించినారు. కాలక్రమంలో బ్రాహ్మణి యాజమాన్యం ఆర్థికపరమైనటువంటి కేసులలో ఉండటం వలన బ్రాహ్మణి ఉక్కు కర్మాగారం నిలబడిపోయినది. తరువాత రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వము కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆధీనంలో గాని లేదా ప్రభుత్వ ప్రైవేటు సంయుక్త రంగంలో గానీ ఏర్పాటు చేయుటకు తగు హామీని కల్పించినది, దురదృష్టవశాత్తు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకుండా బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడినది. 2014 నుంచి 2019 వరకు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వము మొదటి అర్ధ భాగము కేంద్రంలోని బిజెపితో కలిసి నడిచినది. దీనివలన కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణము ప్రధాన అంశముగా మారినది. తెలుగుదేశం వారు రాజకీయ అవసరాల రీత్యా ఎప్పుడైతే బిజెపి తో వేరుపడదలచుకున్నారో అప్పుడు తెలుగుదేశం వారు కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కూడా ప్రధానంగా విభేదిత అంశంలో చేర్చారు, దానికి అనుగుణంగా కడపలో అప్పటి తెలుగుదేశం పార్టీ రాజ్యసభ ఎంపీ అయినటువంటి శ్రీ సీఎం రమేష్ గారు కడప జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయం నందు బిజెపి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు తదనంతరం రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా ఉన్నటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నిరాహార దీక్ష విరమణ చేయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తాము అని చెప్పేసి వాగ్దానం చేశారు అందుకు అనుగుణంగా కడప జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో శిలాఫలకం కూడా చేశారు. తరువాత కొద్ది కాలానికి అనగా సార్వత్రిక ఎలక్షన్ల ముందు జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత కొద్ది కాలానికే రాష్ట్రంలో ప్రభుత్వము తెలుగుదేశం నుంచి వైకాపా చేతికి మారినది. వైకాపా ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి ప్రభుత్వము అత్యంత త్వరితంగా అనగా ఆరు మాసాల లోపలనే అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం జమ్మలమడుగు ప్రాంతంలోనే మరొకచోట శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి ప్రసంగిస్తూ ఇది ఎలక్షన్ల ముందు ప్రజలను మభ్య పెట్టే దానికి కాకుండా ఎలక్షన్ల తర్వాత అత్యంత త్వరితంగా ఈ ప్రాంతం మీద ప్రేమ కొద్ది ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం చేస్తున్నటువంటి శంకుస్థాపన అని చెప్పి పేర్కొన్నారు కానీ వాస్తవానికి నాలుగున్నర సంవత్సరాల సమయంలో ఏమాత్రమేగాని ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పనులు ముందుకు జరగలేదు ఉన్న పుణ్యకాలం కాస్తా ప్రైవేట్ సంస్థలతో ఒప్పందాలకు ఇతరత్రా కార్యక్రమాలతోనే కాలం గడిపారు ఆచరణలో మాత్రం విఫలం చెందారు విచిత్రం ఏమంటే ఏ ఎలక్షన్లు వస్తున్నా కడప ప్రాంతంలో ప్రధానంగా వచ్చే అంశం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఎవరైతే నిరాహార దీక్ష ఎవరి పైన అయితే చేశారో వారితోనే కలిసిపోయి సీఎం రమేష్ 2024వ సంవత్సరంలో జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికలలో బిజెపి, టిడిపి, జనసేన కూటమి తరఫున బిజెపి అభ్యర్థిగా అనకాపల్లి పార్లమెంటరీ స్థానం నుంచి పోటీ చేసి లోక్ సభ సభ్యుడు అయ్యారు. ఎక్కడైతే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పలుదపాలుగా శంకుస్థాపనలు జరిగాయో ఆ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి జయకేతనం ఎగురవేసినది. సీఎం రమేష్ కడప ప్రాంతం లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరగాలని నిరాహార దీక్ష నిర్వహించారో ఆ ప్రాంతంలో కాకుండా ప్రస్తుతము పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనటువంటి అనకాపల్లి ప్రాంతంలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో మెస్సర్స్ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కానున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు.

మహేశ్వరి మృతిపట్ల సంతాపం తెలిపిన శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని నారాయణరెడ్డి గారిపల్లె గ్రామం పొన్నేళ్లవాండ్లపల్లె మాజీ డీసీసీబీ డైరెక్టర్ వెంకటరమణారెడ్డి చిన్న కోడలు మహేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి మహేశ్వరి సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వెంకట రమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి, గొర్ల అనిరుధ్‌రెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ వాసుదేవరెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ అధ్యక్షుడు నూర్ అహమ్మద్, జిల్లా కార్యదర్శి పొత్తపు మల్లికార్జున రెడ్డి ఉన్నారు.

ఆర్‌సిఎమ్ చర్చిలో గుడ్‌ఫ్రైడే

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆర్‌సిఎమ్ చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సర్వదినాన్ని పురస్కరించుకుని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆయన తండ్రి గోటూరు ఓబన్న జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని చిన్నప్ప ఈ సందర్భంగా వెల్లడించారు.

అటవీ శాఖ అధికారుల వైఫల్యం వల్లే చిరుత మరణించింది

- అటవీ ప్రాంతాల్లో ఉచ్చులు ఏర్పాటు చేస్తుంటే అధికారులు నిద్రపోతున్నారా
- అక్రమ అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలి
- చిరుత మరణంపై సమగ్ర విచారణ జరిపించాలి
- అవినీతి అధికారుల వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి
- సిపిఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మండలం పొన్నూటిపాలెం గ్రామంలో రెండు రోజుల క్రితం అటవీ ప్రాంతంలో ఉచ్చులో చిక్కుకొని చిరుత మరణించడం,ఈ మరణానికి ఆ ప్రాంతంలో భూములు ఉన్న రైతులే కారణమని అటవీ శాఖ అధికారులు, పోలీసు అధికారులు కలసి రైతులని అరెస్టు చేయడాన్ని భారత్ కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఖండించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ చిరుత ఉచ్చులో చిక్కుకోవడం గమనించిన గ్రామస్తులు ఉదయం 8:00గంటలకు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి వచ్చిన మధ్యాహ్నం 1:30వరకు చిరుతను కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, అటవీ శాఖ అధికారులు సమయానికి చిరుతకి ఉచ్చు తొలగించింటే చిరుత ప్రాణాలతో బయటపడేదని, అధికారులకు చేతగానితనం వల్లే చిరుత ప్రాణాలు కోల్పోయిందని ఆరోపణ చేశారు. అధికారుల చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం, రైతులు పైన కేసు నమోదు చేసి రిమాండ్ పంపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కోరేది ఏమంటే, చిరుత మరణంపైన సమగ్ర విచారణ జరిపించాలని, ఉచ్చును ఏర్పాటు చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ అరెస్టు చేసిన రైతుల్ని వెంటనే విడుదల చేయాలని, చిరుత చావుకు కారణమైన అటవీ శాఖ అధికారులను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారులు అవినీతికి పాల్పడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, అటవీ ప్రాంతాల్లో ఏం జరుగుతుందో ప్రతి ఒక్కటి ఆ ప్రాంతంలో ఉన్న అటవీ శాఖ అధికారులకు తెలుసని, వాటపైన అధికారులు ముందే ఎందుకు చర్యలు తీసుకోలేదని, అటవీ శాఖ అధికారులు అవినీతికి పాల్పడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తా

- హాజ్ కమిటీ మెంబరు మహబూబ్‌బాషా

విశాలాంధ్ర-పులివెందుల: టిడిపి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని హాజ్ కమిటీ మెంబరు మహబూబ్‌బాషా పేర్కొన్నారు. పులివెందులకు చెందిన బాషాకు హాజ్ కమి టీలో మెంబరుగా స్థానం కల్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహబూ బ్‌బా షాకు మిత్రులు, సన్నిహితులు, స్వపక్ష నాయకుల నుంచి అభినందనలు వెల్లువయ్యాయి. పట్టణ పరిధిలోని విజయా గార్డెన్స్‌లో శుక్రవరం ఓ వివాహ కార్యక్రమానికి బాషా హాజరయ్యారు. ఇదే సమయంలో టిడిపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కూడా వివాహా నికి హజరయ్యారు. ఈ సందర్భంగా హాజ్ కమిటీ మెంబరుగా నియమితులైన బాషాను శ్రీనివాసరెడ్డి అభినందిస్తూ సన్మానించారు. మున్ముందు మరెన్నో పదువులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే టిడిపి కార్యాలయంలో తుంగభద్ర హైలెవల్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, తొండూరు మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి, అజ్జగుట్టు రఘునాథరెడ్డి, రవితేజారెడ్డిలు మహబూబ్‌బాషాను అభినందించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పదవి అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు రుణపడి ఉంటానన్నారు. టిడిపి బలోపేతం కోసం తన వంతు శాయిశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, సమ్మద్,ఉమ్మర్ , విజయ్, భాస్కర్ ,అమర్, రమణారెడ్డి, అర్జున్, ఇతర టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలెండర్ల పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: గ్యాస్ గోడౌన్ నుండి సిలెండర్లు సరఫరా చేసే సమయంలో మోటార్ బైక్‌లకు, వాహనాలకు పెట్రోల్, డజిల్ నింపే సమయంలో కార్మికులు నిర్లక్ష్యం చేస్తే పెను ప్రమాదాలు సంభవిస్తాయి, అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమైన ఐదవ రోజు శుక్రవారం ఉదయం ధర్మాపురంలోని గ్యాస్ గోడౌన్ వద్ద, ప్రధాన రహదారుల పక్కన ఉన్న పెట్రోల్, డీజిల్ బంకుల వద్ద పనిచేసే కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ వేసవిలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ల వద్ద లీక్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలిస్తే వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించి సహకరించాలని కోరారు. అదే విధంగా మోటార్ బైక్‌లకు, వాహనాలకు పెట్రోల్, డీజిల్ నింపే సమయంలో సెల్ ఫోన్‌లలో మాట్లాడరాదన్నారు. సర్క్యూట్ అయ్యి అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తక్షణం 101 లేదా 08566-244099 ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించి సహకరించాలని ఫైర్ ఆఫీసర్ కోరారు. అగ్నిమాపక అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది కిరణ్‌కుమార్, శేషయ్య, వెంకటసుబ్బయ్య, నవీన్ కుమార్, ప్రదీప్ కుమార్, గురుప్రశాంత్, సురేష్, హెంగార్డులు వెంకటేష్ రాజు, పవన్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ ఎంపికైన రెడ్డి ప్రసాద్

విశాలాంధ్ర-రామాపురం: గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్‌కి ఎంపికైన అన్నమయ్య జి ల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి పం చాయతీ బీసీ కాలనీకి చెందిన గంప నా గేంద్ర కుమారుడు గంప రెడ్డి ప్రసాద్ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్‌కి ఎంపిక అయ్యా రు. ఈ నెలలో హైదరాబాదులో నిర్వహించి నటువంటి కబడ్డీ సెలక్షన్లలో గంప రెడ్డి ప్ర సాద్ చురుకుగా తనదైన శైలిలో ప్రతిభను కనబరచడంతో ఈ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్‌కి ఎన్నుకోవడం జరిగింది. గతంలో జమ్మూ కాశ్మీర్లో నిర్వహించిన జాతీయ కబ్బడి పోటీలలో 2024లో ఆంధ్రప్రదేశ్ తరపున గోల్డ్ మెడల్ సాధించడం కూడా జరిగింది. ఈ కబడ్డీ ఆటని హర్యానా రాష్ట్రం లో ప్రపంచ దేశాల నుండి వచ్చినటువంటి ప్రతినిధులతో ఈ ఆటను నిర్వహించడం జరుగుతుంది. అందులో రామాపురం మండలానికి చెందినటువంటి వ్యక్తి పాల్గొనడం మండల వాసులందరికీ ఆనందంగా ఉందని గంప రెడ్డి ప్రసాద్ తండ్రి నాగేంద్ర తెలి పారు.అంతేకాకుండా గ్రామ ప్రజలు, మం డల ప్రజలు ఈ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా మరింత ప్రతిభను కనబరిచి జాతీయ జట్టుకు కూడా ఎంపిక అవుతాడని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

వక్ఫ్ విధ్వంసకర చట్టం.. బాబు, జగన్, పవన్‌ల పాపం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా రూపొందించిన వక్ఫ్ సవరణల చట్టం- 2025 ముస్లిం మైనార్టీల పాలిట విధ్వంసకర చట్టంగా రూపొందడంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేనపార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైయస్సార్ పార్టీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి ల పాపమేనని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు కొత్త చట్టానికి అనుకూలంగా పార్లమెంటులో ఓటు వేయగా రాజ్యసభలో వైయస్సార్ పార్టీ అనుకూలంగా ఓట్లు వేసి ఈ పాపా నికి ఒడిగట్టారని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్ల చట్టాన్ని కాంగ్రెస్ పార్టీతో పాటుగా వివిధ సంస్థలు సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో సుమారుగా 84 కేసులు దాఖలు చేశారన్నారు. దీనిపై రెండు రోజులపాటు ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించిన మీదట యధాతధా స్థితిని కొనసాగించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ విరుద్ధమైన ఈ చట్టంపై ఎన్డీఏ కూటమిలోని అన్ని రాజకీయ పార్టీలకు చెంపపెట్టుల అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించిందన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనార్టీలే లక్ష్యంగా అధికార దుర్వినియోగం చేస్తూ రాజ్యాంగ విరుద్ధమైన పౌరసత్వ చట్టాలు, వక్ఫ్ సవరణ చట్టం ఇతరత్రా చట్టాలు తీసుకువచ్చిందని దుయ్యబట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ మతవిద్వేషంతో హిందూ, ముస్లింలంటూ విభజించి తద్వారా అధికార పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం నుండి మద్దతు ఇవ్వడం వల్ల ఈ నల్ల చట్టం పార్లమెంటులో ఆమోదం పొందినట్లు ఆరోపించారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ , వైయస్సార్ పార్టీ, జనసేన పార్టీలు ఎలా మనుగడ సాగిస్తాయో చూస్తామని హెచ్చరించారు. ముస్లిం మైనార్టీల ద్రోహులుగా మూడు పార్టీలకు ముద్రపడినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో

కూడా ఈ వక్ఫ్ నల్ల చట్టాన్ని వ్యతిరేకించినట్లు తెలిపారు. ఇండియా కూటమిలోని రాజకీయ పార్టీలు కూడా ముస్లిం మైనార్టీల వైపు నిలవగా వారికి వ్యతిరేకంగా ఈ మూడు పార్టీలు బిజెపికి మద్దతు పలకడం దారుణమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఈ మూడు పార్టీలకు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు దశలవారీగా ఈ నల్ల చట్టం రద్దు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గఫార్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలపై చిల్లర రాజకీయాలు వద్దు: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: తిరుపతిలోని టిటిడి గోశాలపై గత కొన్ని రోజులుగా అటు వైకాపా, ఇటు టిడిపి కూటమి పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధి కార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపాకు గానీ, టిడిపి కూటమి పార్టీలకు గానీ గోమాతల మీద, కలియుగ దైవం వేం కటేశ్వర స్వామి మీద, టిటిడి మీద, హిందూ మతం మీద ఏ మాత్రం భక్తి గానీ,గౌరవం గానీ లేవన్నారు. ఆరోపణలు, ప్రత్యారో పణలు, సవాళ్లు, ప్రతి సవాల్లతో రాజకీయంగా పైచేయి సాధించాలన్న దుగ్ధ తప్ప మరేమీ లేదు అన్నారు. గోమాతల మృతిపై విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు చెప్పి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని, దిగజారుడు రాజకీయాలు కట్టిపెట్టాలని తులసిరెడ్డి సూచించారు.

విద్యతోపాటు క్రమశిక్షణగా అవసరం

- యువతలో మానవ దృక్పథం అలవరించుకోవాలి - ఎస్వీ కాలేజ్ కరస్పాండెంట్ నాగమల్లయ్య

విశాలాంధ్ర-మదనపల్లి: నేటి సమాజంలో విద్యతోపాటు యువకులలో మానవ దృక్పథం సమాజం పై అవగాహన కలిగి ఉండడం యువకులు అలవరించుకోవాలని శుక్రవారం ఎస్వి, డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సందర్భంగా కరస్పాండెంట్ నాగ మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సమాజంలో మానవ విలువలు మంట కలుగుతున్నాయని విద్యతోపాటు విలువల కూడా తమ జీవితాలలో రాణించాలని కోరారు విలువల కూడిన విద్యతో ముందుకు వెళితే సమాజంలో మంచి గుర్తింపు స్థిరమైన జీవితం ఏర్పడుతుందన్నారు. డిగ్రీ అనంతరం జీవితంలో అనేక బాధ్యతలు ముందుకు వస్తాయని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎండి జమీర్ ఖాన్ డాక్టర్ ఈశ్వరయ్య ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అలుపెరగని పోరాట యోధులకు ఉద్యమ నమస్కారాలు

విశాలాంధ్ర-జమ్మలమడుగు: ఎన్డీఏ కూటమి ప్రభుత్వము ఎస్సీ వర్గీకరణకు కట్టుబడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా నివేదిక ఆధారంగా మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలుకై శుక్రవారం ఆర్డినెన్స్ తీసుకురావడం శుభ పరిణామామని ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ వై.చిన్నయ్య మాదిగ పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ గత 30 సం, తమ జాతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన నిరంతర పోరాట యోధుడు నేటితరం అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తికి జేజేలు.యావత్ జాతి ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటుందన్నారు. దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరులకు నేడు నిజమైన నివాళి అన్నారు. వర్గీకరణ లక్ష్యసాధనలో అన్న వెంట నడిచిన రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి ఉద్యమ నమస్సులు తెలిపారు. ఎన్డీఏ కూటమి ముఖ్య నేతలకు, కడప లో కీర్తిశేషులు కేసీ లక్ష్మయ్య, జిల్లాలోని ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు, సీనియర్ నాయకులకు, మహిళలకు, యువకులకు, విద్యావంతులకు అలాగే నాటి నుంచి నేటి వరకు సహాయ సహకారాలు అంచిన జాతి గౌర ఉద్యోగులకు పేరుపేరునా కడప జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరపున హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు, కృతజ్ఞతా వందనములు తెలియజేశారు.

మే 10 వరకు ఎస్సీ కార్పొరేషన్ రుణ దరఖాస్తు గడువు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ఎస్సీ కార్పొరేషన్ తరపున రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు మే 10వ తేదీ వరకు గడువు ఉందని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి వెబ్సైట్లో రుణాలకు దరఖాస్తు చేసుకుని అవకాశం కల్పించారని చెప్పారు. లబ్ధిదారుడు రాష్ట్రానికి చెందిన వాడై ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం తప్పని సరిగా కలిగి ఉండాలన్నారు. వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండడంతో పాటు బిపిఎల్ కేటగిరీ కింద ఉండాలన్నారు. స్వయం ఉపాధి పథకాలలో రవాణా రంగా నికి దరఖాస్తు చేసుకునేవారు డ్రైవింగ్ లైసెన్సు, జనరిక్ ఔషధ దుకాణా లు ఏర్పాటు చేసుకునేవారు బీఫార్మసీ /డి ఫార్మసీ/ ఎంఫార్మసీ ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. దరఖాస్తు పరిశీలన అనంతరం అర్హులకు రుణాలు అందజేస్తామన్నారు. యూనిట్ కాస్ట్ లో ఐదు శాతం దరఖాస్తుదారుడు చెల్లిస్తే, 45 శాతం బ్యాంకు రుణం 50% రాయితీని ఎస్సీ కార్పొరేషన్ తరపున అందజేస్తామని చెప్పారు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రతి పౌరుడు.. వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు సేవ్ చేసుకోండి

- టిడిపి నేత మంచూరుసూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు క్లాస్ 1 రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇందుకోసం అధికారిక వాట్సాప్ నంబర్ 9552300009 ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. పౌర సేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 254కి పైగా సేవలు అందిస్తుందన్నారు. జూన్ నెలకు 500 కు పైగా సేవలందించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తదుపరి దశలో వెయ్యికి పైగా సేవలు అందించాలని ప్రభుత్వ లక్ష్యమని మంచూరు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసియాలకు అనుగుణంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఐటీ, రియల్ టైం గవర్నెన్స్ శాఖ అందుబాటులోకి తెచ్చిందని మంచూరు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ పౌరులం దరూ తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర పేరిట 9552300009 అనే నెంబర్ సేవ్ చేసుకోవాలని మంచూరు సూర్యనారాయణరెడ్డి ప్రజలకు సూచించారు.

సీఐ నరసింహులకు సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి స్టేషన్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నరసింహులును ఎగ్జిక్యూటివ్ నెంబర్లు షేక్ రఫీ షేక్ ఉమర్ శుక్రవారం సన్మానించారు. సీఐ నరసింహులు వేంపల్లికి బదిలీపై రావడంతో శుభపరిణమాని వారు తెలిపారు. కార్యక్రమంలో షేక్ రఫీ, షేక్ ఉమర్, అలీ, ఇబ్రహీం, బాషాలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-కడప: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం నాడు ఉదయం కడప అగ్నిమాపక కేంద్రం పరిధి పొప్పర్తి పారిశ్రామిక వాడలో ఆల్ డిక్షన్ పరిశ్రమ నందు అక్కడ పని చేయు సిబ్బందికి సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి .బసిరెడ్డి మరియు పరిశ్రమ సేఫ్టీ అధికారి కొండారెడ్డి ఆధ్వర్యంలో ఆల్ డిక్షన్ పరిశ్రమలో పని చేయుచున్న సిబ్బందికి మరియు పరిశ్రమ సెక్యూరిటీ కి కరపత్రములు పంచి అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమము మరియు ఫైర్ డెమో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఆల్ డిక్షన్ పరిశ్రమ సిబ్బంది మరియు పరిశ్రమ సెక్యూరిటీ పాల్గొన్నారు. అదే రోజు సాయంత్రం కడపలోని అగ్నిమాపక కేంద్రం పరిధి పాత రిమ్స్ ప్రాంగణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లకు అగ్ని ప్రమాధాలను ఏ విధంగా అరికట్టాలో వారికి అవగాహన కల్పిస్తూ వారిచేతనే ప్రయోగ పూర్వకముగా చేయించడం, తీసుకోవలసిన జాగ్రత్తలను డెమోల ద్వారా వివరించడం జరిగింది. అగ్ని ప్రమాదాలే కాకుండా విపత్తుల సంభవించినప్పుడు మా యొక్క సహాయం కొరకు సమాచారాన్ని వీలైనంత త్వరగా 101, 08562242299, 9963737191 నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు కడప అగ్నిమాపక సిబ్బంది పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సుమధురు, సిబ్బంది, ప్రజలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సుబ్రమణ్యంను అభినందించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లికి చెందిన డాక్టర్ సుబ్రమణ్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్‌రెడ్డి డాక్టర్ సుబ్రమణ్యంను సన్మానించి అభినందించారు. తులసి రెడ్డి మాట్లాడుతూ సుబ్రమణ్యం గత 30 సంవత్సరాలుగా వేంపల్లి లో ప్రైవేట్ వైద్యునిగా ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. వైద్య వృత్తి చేస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో అంకిత భావంతో, క్రమ శిక్షణతో పాల్గొనేవాడన్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా పునర్ నియామకం హర్షణీయమన్నారు. పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సుబ్రమణ్యం ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రినాథ్, నాగరాజు, రమణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ జనరల్ సెక్రటరీగా అచ్చుతరాజు

విశాలాంధ్ర-బద్వేలు: కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా యర్రగుడి అచ్యుత రాజును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్‌డి, విజయ జ్యోతి అచ్యుత రాజుకు నియామక పత్రాన్ని శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అచ్యుత రాజు మాట్లాడుతూ ఏపీ పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి నాకు ఈ పదవి కేటాయించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. గతంలో బద్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పని చేశామన్నారు. ప్రస్తుతం నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన ఎండి విజయ జ్యోతి, మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత ఏపీ మీడియా చైర్మెన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు, తెలుపుకుంటున్నాను.

ఎఎంసి చైర్మెన్‌గా ఎన్నికైన వరలక్ష్మిని సన్మానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పగడాల వరలక్ష్మి ని శుక్రవారం మైసూరువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడికాయల యార్డు సమీపంలో ఉన్న జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసైనికుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ చైర్మెన్ పగడాల వరలక్ష్మికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో పాటు అనేక మంది జనసేన పార్టీ నాయకులు వరలక్ష్మి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారుమంచి సంయుక్త, తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, గంధంశెట్టి దినకర్ బాబు,ఎద్దల అనంతరాయులు, మర్రి రెడ్డెయ్య, ఉత్తరాది శివకుమార్, కనుపర్తి శంకరయ్య,రాగిపాటి విజయ్ కుమార్ రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు 5 మండలాల నుంచి జనసేనపార్టీ సైనికులు భారీ ఎత్తున తరలి వచ్చి చైర్మన్ వరలక్ష్మికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేసి నిజాయితీ చాటుకున్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె పట్టణంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో భక్తులు గుడ్ ఫ్రైడే ప్రార్థనలను జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన ఆలయమైన సిఎస్ఐ జెసిఎం చర్చిలో ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ సంజయ్ కొయర్ బృందం ఆలపించిన భక్తి గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం చర్చి పాస్టర్ డాక్టర్ రెవరెండ్ సునీల్ వరకుమార్ ప్రసంగిస్తూ మానవాళి పాపాలను పరిరక్షించేందుకే యేసు సిలువ మరణం చెందాడని తెలిపారు. ప్రభువును ఆరాధించిన ప్రజలే.. సిలువ వేయమని కర్కశంగా మాట్లాడారని, ఇది ప్రవచనాల నెరవేర్పులో భాగమని వివరించారు. యేసు సిలువపై పలికిన ఏడు మాటలను ప్రజలు అన్వయించుకుని సన్మార్గంలో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులు ఉపవాసంతో చర్చ్ కు రావడంతో ప్రార్థనల అనంతరం భక్తులకు జ్యూస్ మజ్జిగ, ఫ్రూట్ సలాడ్‌లను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. ఈ ప్రత్యేక ఆరాధనలో గురువులమ్మ లూసి, సెక్రటరీ జేఈ భక్తవత్సలం, ట్రెజరర్ ఆనంద్ కమిటీ సభ్యులు సూరి, జుగ్ను, సుజా తదీన పాల్గొనగా జ్యూస్, మజ్జిగ పంపిణీ ఏర్పాట్లను సర్పంచ్ మధు పర్యవేక్షించారు.

ఘనంగా బలిబండ్ల కార్యక్రమం

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం కలకడ రోడ్ అంకాలమ్మ గుడి దగ్గర మహాభారత యుద్ధం జరుగుతున్న సందర్భంగా ఐదవ రోజులో మూడు బొక్క అసుర బల్ బండ్లను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా భారతం నిర్వహిస్తున్న ధర్మకర్తలు వాటర్ షెడ్డు రవి, సిద్దయ్య, మురళి, రామకృష్ణ ,పశు వైద్య అధికారి ఆనందలు మాట్లాడుతూ ..ఐదవ రోజు భారత యజ్ఞం జరుగుతున్న సందర్భంగా ఈ శుక్రవారం భీముని వేషధారణతో నాగరాజా తో పాటు మరొక ఇద్దరు భీముని వేషదారులు తో కలిపి మూడు బలుబండ్ల ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు ,మొదట బండి కలికిరి చక్రవాండ్లపల్లి రాజువారి పల్లి కలిగిరి టౌన్, రెండవ బండి నగిరిపల్లి ఎర్రబెల్లి ఇందిరమ్మ కాలనీ బీడీ కాలనీ క్రాస్ రోడ్డు ,మూడవ బలు బండి కొర్లకుంట బోయపల్లి చింతల వారి పల్లి గ్రామాలలో అన్న ప్రసాదాలను స్వీకరించి తిరిగి భారతం జరుగుతున్న గుడి వద్దకు చేరుకున్నారన్నారు, ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ రవి సిద్దయ్య జ్ఞానేశ్వర్ శంకర (సిసి) విశ్వనాథ్, మురళి, రవీంద్ర బాబు, శ్రీనివాసులు, (కాజా సాహెబ్ ,రాఘవేంద్ర ,వేణుగోపాల్ రెడ్డి ,భక్తులు ఆయా గ్రామాలు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగినదని అన్నారు.

టెండర్లు వేయ్యకుండా అనుచరులకు పంచి పెడుతున్న ఎమ్మెల్యే : వైసీపీ విమర్శ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడపలో ఎన్నడూ లేని విధంగా టెండర్లు వేయకుండా ఒకవేళ వేసిన బెదిరించి తన అనుచరులకు వర్కులు పంచి పెడుతున్నారని వైసిపి నాయకులు జయ చంద్రారెడ్డి, శివలు అన్నారు. శుక్రవారం మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇరిగేషన్‌లో టెండర్ లేకుండా పనులు ఇష్టానుసారంగా చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అయినా ఒక పనిని చేయాలంటే న్యూస్ పేపర్లకు టెండర్ వేసేందుకు పిలుపునివ్వాలన్నారు. కొన్ని పనులకు సంబంధించి అలా చేసినప్పటికీ. ఎవరైనా వేస్తే వాళ్లను బెదిరించి తమ వాళ్ళకే ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే నగరంలో సీసీ కెమెరాలు ముసుగులో డాక్టర్లను లక్షల్లో వసూలు చేయడం సరికాదన్నారు. ఏదైనా అలా చేయాలనుకున్నప్పుడు జిల్లా కలెక్టర్ లేదా మీడియా ద్వారా విరాళాలు సేకరించాలి కానీ ఇలా డాక్టర్లను బెదిరించే విధంగా హుక్కుమ్ జారీ చేయడం డాక్టర్లలో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ధనంతో విచ్చలవిడిగా బుగ్గ వంక సుందరీకరణ పేరుతో ప్రభుత్వ నిధులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీ రంజన్ రెడ్డి, ఐస్ క్రీమ్ రవి, మోత్కూరు సుబ్బరాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ పెట్రోల్ బంకుల వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు, గ్యాస్ గోదాముల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక ఫైర్ ఆఫీసర్ రామయ్య పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్కిరెడ్డిపల్లిలోని హెచ్.పి. పెట్రోల్ బంక్, హెచ్.పీ గ్యాస్ గోదాం వద్ద విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపెద్ద పరిశ్రమంలోనే ఇలాంటి సంఘటన జరుగుతాయని ఇలాంటి సంఘటన జరగకుండా ముందుగానే జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గోదాములోని సిలిండర్ల నుంచి గ్యాస్ లీక్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని పెట్రోల్ బంకు వద్ద వాహనదారులు పెట్రోల్‌కి వచ్చి సిగరెట్, బీడీలు కాల్చి ఎక్కడబడితే అక్కడ పడేస్తూ ఉంటారు. వీటిపైన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్బన్ డయాక్సైడ్ అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సరోజా రెడ్డి, మనోహర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూతల సర్పంచ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: నాలుగు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వర్షానికి ఈదురు గాలులతో కర్నూతల సర్పంచ్ గాదిముతుక రమణయ్య ఇంటి పైకప్పు ఈదురు గాలుల బీభత్సానికి లేచిపోవడంతో ఇంట్లో ఉన్న ధాన్యం బస్తాలతో పాటు ఇతర సామాగ్రి అంతా కూడా వర్షం దెబ్బకు తడిసి ముద్దయి పోయిన విషయం తెలుసుకుని శుక్రవారం స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు సర్పంచ్ రమణయ్య కుటుంబాన్ని పరామర్శించి రమణయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిపై ఉన్న రేకులు గాలుల దాటికి లేచిపోవడంతో వర్షంలో కనీసం బియ్యం బస్తాలు కూడా దాచుకునే పరిస్థితి లేకపోయిందని సర్పంచ్ రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ రమణయ్యకు తమ వంతు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలుస్తామని వారు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరఫునుండి పక్క గృహం మంజూరు చేయడంతో పాటు సర్పంచ్ కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఏటీఎంగా మారిన 'నేషనల్ హెరాల్డ్'.. పోతుగుంట

విశాలాంధ్ర -రాజంపేట: కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా నేషనల్ హెరాల్డ్ మారిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. శుక్రవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5000మంది వాటాదారులతో 1937లో నేషనల్ హెరాల్డ్ ప్రారంభించడం జరిగిందనీ, ఇది నెహ్రూ కుటుంబం వ్యక్తిగత ఆస్తి కాదనీ, ఈ నేషనల్ హెరాల్డ్ 2008 వరకు నిరంతరాయంగా పనిచేయడం జరిగిందన్నారు. అనంతరం 2008లో ఇది ప్రచురణ ఆపివేయడం జరిగిందనీ, ఈ పత్రికకు గతంలో అనేకమంది స్వతంత్ర సమరయోధుల మద్దతు కూడా ఉండేదనీ, అనంతరం కాంగ్రెస్ పార్టీ ఈ నేషనల్ హెరాల్డ్‌కు 90కోట్లు అప్పు ఇచ్చి ఒక రాజకీయ పార్టీ కార్యకలాపాలు రాయించి, డబ్బును ఒక ప్రైవేటు దానికి ఇవ్వడం కరెక్ట్ కాదని తెలిసి కూడా వారు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కేసులో 90 కోట్ల రుణాన్ని 50 లక్షలు బదులు రద్దు చేసినట్టు నేషనల్ హెరాల్డ్ ఆస్తి మొత్తాన్ని వారి పేరు పైన కేవలం 50 లక్షలు రూపాయలతో బదిలీ చేసుకోవడం జరిగిందన్నారు. కోర్టు ఈనెల 21న విచారణకు హాజరుకావాలని చెప్పడం జరిగిందనీ, ఇప్పటికే సోనియాగాంధీ, రాహుల్ గాంధీ బెయిల్ పై ఉన్నారనీ, వారు సుప్రీంకోర్టుకు వెళ్లి మొత్తాన్ని రద్దు చేయమని కోరగా వారికి ఎటువంటి ఉపశమనం కలగలేదనీ, కాకపోతే వారికి మీరు వ్యక్తిగతంగా హాజరు కాకపోయినప్పుడు మీ లాయర్ ద్వారా హాజరు కావచ్చు అని వారికి ఒక ఉపసమనం సుప్రీంకోర్టు ఇచ్చిందన్నారు. స్వతంత్ర పోరాటంలో ప్రజల గొంతుగా నిలబడిన ఏ నేషనల్ హెరాల్డ్ పత్రిక ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల ప్రశంసలు అందుకున్న ఈ పత్రిక నేడు కాంగ్రెస్ పార్టీ కబంధహస్తాల్లోకెళ్లిపోయి వారికి ఏటీఎం గా మారిందనీ, దీనికి బాధ్యులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పైన సమగ్ర విచారణ పూర్తిస్థాయిలో జరిపి వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లిలోని మిస్పా చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రాజశేఖర్ ప్రార్థనలు నిర్వహించారు. 40 రోజులుగా క్రైస్తవులు ఉపవాసాలు చేశారు. శుక్రవారం రోజు ప్రార్థన చేసి ఉపవాసాలు విరమించుకుంటారు. ఏసుప్రభు తమ బిడ్డల కోసం జీవ సమాధి అయ్యారని పాస్టర్ రాజశేఖర్ భక్తులకు తెలియజేశారు. మళ్లీ ప్రభువు తమ బిడ్డల కోసం ఆదివారం మళ్లీ పునరుద్ధానం అవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవనానికి శ్రీకారం : సర్పంచ్ యనమల సుధాకర్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల డంపింగ్ యార్డ్ ఎస్‌డబ్ల్యూ పిసి ద్వారా ఉద్యానవనానికి శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల డంపింగ్ యార్డ్ ఎస్ డబ్ల్యూ పిసి కింద దాదాపు అర్ధ ఎకరం భూమిలో ఉద్యానవనానికి శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. బోరు, మోటారు బిగించి మామిడి, బత్తాయి, జామ, సపోటా, ఉసిరి, నేరేడు పండ్లు తదితర పండ్లతోటను ఏర్పాటు చేయదలచామని శుక్రవారం ఆ భూమిని క్లీన్ చేసి ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉద్యానవనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల బీమా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని మరోసారి రుజువు చేసిందనీ కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుల జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డిలు అన్నారు. శుక్రవారం కడప నగరం 3వ డివిజన్ ఆచారి కాలనీలో నివసించే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మిక్కిలి అరుణ్ కుమార్, నాగయ్య ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందన్నారు. వీరు ఇద్దరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన బీమా పాలసీ ద్వారా వారి ఇరు కుటుంబాలకు రూ 5 లక్షల బీమాను అందించామన్నారు. భవిష్యత్తులో వారి కుటుంబాలకు ఏదైనా ఆపద వస్తే వచ్చి కలవాలని తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

పప్పిరెడ్డి ఇరగం రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : రామాపురం మండలం కేంద్రంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన పప్పిరెడ్డి ఇరగం రెడ్డి రోడ్డు దాటుతుండగా రాయచోటి వైపు నుండి వస్తున్న కారు ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు టిడిపి నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు. ఆయన వెంట మండల యువ నాయకులు యనమల మదనమోహన్, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, చెన్నకేశవులు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, మల్లి, హేమంత్, ఓబులేసు సయ్యద్ మసూద్ రామాపురం, లక్కిరెడ్డిపల్లి మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

8 మోటార్ల వద్ద కాపర్ వైర్లు అపహరించకపోయిన దుండగులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని దిన్నెపాడు పంచాయతీలోని పర్వత రెడ్డి గారిపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాపర్ వైరులు అపకరించకపోయినట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా నారా యణరెడ్డి, షేక్ కరీం, శివారెడ్డి, కాలేశా, ఇమామ్ భాష మరొక ఇద్దరు రైతుల మోటర్లను బయటకు తీసి పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్లను అపహరించారని బాధితులు వాపోయారు. అసలే ఎండాకాలం బోర్లలో అరకొర నీటితో పంటలు తడుపుకుంటున్నామని, ఈ తరుణంలో దొంగలు పడి మోటర్లను పగలగొట్టి కాపర్ వైర్లను అవకరించిపోయారని వారు వాపోయారు. దీంతో లక్కిరెడ్డిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

ఘనంగా ముగిసిన గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-కలసపాడు: మండల కేంద్రమైన కలసపాడులోని సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి, పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయంలో శుక్రవారం ఉదయం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా రెవరెండ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు త్యాగాన్ని గుర్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పవిత్రమైన రోజున ఏసుక్రీస్తు మన అందరి కోసం తమ త్యాగాన్ని పనంగా పెట్టి మన కోసం ఎంతో మేలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఆయనలోని దయ, కరుణ, క్షమాపణ వంటి సద్గుణాలు మనకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ముందుగా ఆలయం లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవ. ఆనంద్ బాబు, రెవ. ఆశిష్ గాబ్రియేల్, బేబీ సరోజ, శ్రీనివాస్ పాల్, రవి క్రీస్తుదారి, రత్న సుభాషిని, దయా మూర్తి, మోజెస్, సాల్మన్, రవి, సరళ సలోమి, కీర్తి, అరుణ, సంధ్యారాణి. విస్వాసులు సంఘ సభ్యులు స్త్రీల మైత్రి, యూత్ వారు పాల్గొన్నారు.

సారా రహిత గ్రామాలుగా మార్చడమే లక్ష్యం : ఎక్సైజ్ జిల్లా అధికారి మధుసూదన్

విశాలాంధ్ర-పెద్దమండ్యం: సారా రహిత గ్రామాలుగా మార్చడమే నవోదయం టు లక్ష్యమని ఎక్సైజ్ జిల్లా అధికారి మధుసూదన్ తెలిపారు ఇందులో భాగంగా శుక్రవారం పెద్దమండ మండలం ముసలికుంట పంచాయతీ దామ్లా నాయక్ తండాలో సారా స్థావరాలపై సారా అమ్మకాలపై సారా అమ్మకాలపై దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో బోడికే నాయక్ వద్ద ఐదు లీటర్లు సారా 5 కేజీలు బెల్లం రమేష్ అనే వ్యక్తి వద్ద 7 లెటర్లు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు రమేష్ ని అరెస్ట్ చేయగా బోడికే నాయక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు ఈ దాడుల్లో ములకల చెరువు ఎక్సైజ్ సీఐ మాధవి, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న లక్ష్మి అనే గర్భిణీ మహిళకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరి కొరకు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యుడు అయినటువంటి యస్.అబ్దుల్ చేత స్థానిక ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మోరే లక్ష్మణ్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా తదితరులు పాల్గొన్నారు. రక్తదాత అయినటువంటి అబ్దుల్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు ఈ-వేస్ట్ పై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర' దినంగా పాటిస్తుండటంతో అందులో భాగంగా నేడు మూడవ శనివారం సంధర్భంగా ఈ-వేస్ట్ పై అవగాహణ మరియు సేకరణ ప్రధాన అంశంగా "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్"ని నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేస్ట్ ఎక్కడ పడితే అక్కడ పారవేయడం పర్యావరణానికి హానికరం అని అందువలన పుర ప్రజలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మరియు అందరూ వ్యాపారస్థులు మీ కార్యాలయాలలో గాని, మీ ఇళ్లలో గాని, షాపులలో గాని ఎక్కడైనా ఈ-వేస్ట్(పాడైపోయిన, వాడకుండా పక్కన వేసినటు వంటి అన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు) ఉన్నట్లు అయితే వాటిని మీ ఇంటి వద్ద కానీ, కార్యాలయాలలో కానీ, షాపులలో కానీ వేరు చేసి ఉంచినట్లు అయితే వాటిని పురపాలక సేకరణ సిబ్బంది నేడు స్వీకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అన్నా క్యాంటీన్ దగ్గర, శివాలయం ఎదురుగా మరియు గాంధీ పార్క్ దగ్గర ఈ-వేస్ట్‌ని తీసుకోవడానికి కియోస్క్(ఈ-వేస్ట్ డబ్బాలు) ఏర్పాటుచేశామని, కావున పుర ప్రజలు ఈ ప్రాంతాలలో ఈ వేస్ట్‌ని తీసుకొని వచ్చి అందులో వేయాలని కోరారు.

ఘనంగా స్వామి వారికి అభిషేకాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు 11వ తేది శుక్రవారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా 8వ రోజు శుక్రవారం నాడు స్వామి వారికి విశేశ అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, ఉదయం 7గంటలకు కలశ పూజ, నవగ్రహ హెూమం, అనంతరం ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా సాయంత్రం 7గంటలకు దేవస్థానం నందు లలితా సహస్రనామ స్తోత్ర కుంకుమార్చన, దశ హారతులు అనంతరం ప్రసాద వితరణ చేశారు. అనంతరం రాత్రి 8గంటలకు స్వామి వారు నంది వాహణం, మేద ఆసీనులై రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో మహిళా భక్తుల కోలాటం, నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మెన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

వైఎంఆర్ కాలనీలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీ పెద్దమ్మ చెట్టు దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పైన కరెంట్ తీగల మీద కోతి పడటం వలన అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంధర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు చేరుకొని మంటలను అదుపుచేశారు. అదేవిధంగా మైదుకూరు రోడ్డులోని పీబీఎస్ కొరియర్, రోప్ ఇండస్ట్రీస్ నందు ఆరుబయట నిల్వ ఉంచిన కొబ్బరి పీచు, పొట్టు అగ్ని ప్రమాదానికి గురి అయినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 20వేలు నష్టం సంభవించిందని యజమాని తెలిపారు.

విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఛైర్మెన్ సతీమణి ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని చిట్వేల్ మండల కేంద్రంలోని గాజుల వీధి లో శుక్రవారం ఉదయం చేపట్టిన శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత విగ్రహ ప్రతిష్ఠ కుంబాబిషేక మహెూత్సవం కార్యక్రమంలో కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ మహెూత్సవాన్ని శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖర్ సరస్వతి మహాస్వామి ఆశీస్సులతో శ్రీవెంకటసత్యనారాయణ శర్మ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు,బాలు రామాంజులు, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై ముమ్మర అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 5వ రోజు ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోని ఆధార్ పీవీసీ పైప్స్ మరియు ఏషియన్ పీవీసీ పైప్స్ మరియు కొర్రపాడు రోడ్డులోని టీవీఆర్ పెట్రోల్ బంక్ నందు పనిచేసే సిబ్బందికి అగ్నిమాపక సిబ్బంది అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఫ్యాక్టరీలలో ప్రతి 10సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ వైరింగ్‌ను మార్చుకోవాలని ప్రతి సంవత్సరానికి ఒక్కసారి అథరైజ్డ్ ఎలక్ట్రికల్ వ్యక్తితో చెక్ చేపించుకుంటే సంస్థలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. విద్యుత్ స్విచ్ బోర్డ్‌ల దగ్గర ఎటువంటి కాలే వస్తువులు ఉంచరాదని, ఫ్యాక్టరీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే టీవీఆర్ పెట్రోల్ బంక్ నందు ప్రతి ఒక్కరికి పోర్టబుల్ అగ్నిమాపక పరికరాల గురించి అవి పనిచేసే విధానం గురించి అవగాహణ కల్గి ఉండాలని, పెట్రోల్ పోయించుకునే క్రమంలో ఇంజిన్ ఆఫ్ చేయాలని, కష్టమర్ లేదా సిబ్బంది వాహణములో పెట్రోల్ లేదా డీజిల్ నింపే సమయంలో సెల్‌ఫోన్ వాడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్, ఆధార్ పీవీసీ పైప్స్ యజమాని సుదర్శన్ రెడ్డి, ఏషియన్ పెయింట్స్ యజమాని సుబ్బారెడ్డి, టీవీఆర్ పెట్రోల్ బంక్ మేనేజర్ ప్రసాద్‌రెడ్డి మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

వీధుల్లో పారుతున్న మురికి నీరు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మూలబాట స్కూల్ కు ఎదురుగా ఉన్న వీధిలో మురికి కాలువల నుండి నీరు పోక వీధిలోకి చేరిన మురికి నీరు దాదాపు రెండు నెలల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు దయచేసి వెంటనే వీధి కాలువలు శుభ్రం చేయగలరని మైదుకూరు మున్సిపాలిటీ వారికి మరి ఒక్కసారి విన్నవించుకొనుచున్నారు. లేని యెడల ఈ సమస్యను కలెక్టర్ కి తెలుపుకొనుటకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించగలరని కోరుచున్నాము నడవడానికి వీలు లేకుండా వీధి యందు నీరు చేరడం జరిగినది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం నందు ఉదయం బోడేళ్ల పెద్దన్న టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహణంలో వెళ్తుండగా కడప నుండి తాడిపత్రి వైపు వెళ్తున్న గుజరాత్ రాష్ట్రంనకు చెందిన వాహణం డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా వాహణం నడుపుతూ ద్విచక్ర వాహణాన్ని ఢీ కొనడంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. వాహణం నిలపకుండా వెళ్లడంతో ప్రమాద సంఘటన సమయంలో కడప నుండి తాడిపత్రి వైపు వెళుతున్న కారు అక్కడే ఉండడంతో ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీని ఆపడం కోసం ప్రయత్నం చేయగా పి.అనంతపురం గ్రామ సమీనానికి చేరుకునే సమయానికల్లా కారు డ్రైవింగ్ చేస్తున్న రమణారెడ్డి లారీని ఆపే ప్రయత్నం చేయగా కారును గుద్దే ప్రయత్నం చేయడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టడంతో కంటైనర్ లారీ కారుపై పడటంతో కారుపై భాగం మొత్తం నుజ్జు నుజ్జు అయింది. కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కొండాపురం ఎస్ఐ ప్రతాప్ రెడ్డి కేసు నమోదు చేశారు.

ఆన్‌లైన్ జూదం ఆదారంటే ప్రమాదం..!

- ఆటవిడుపు క్లిక్లతో రూ.లక్షల్లో నష్టం
- అవగాహన కల్పించడంతోనే పరిష్కారం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: 1970లో పులిమేక.. 1990లో పేకాట.. 1990లో క్రికెట్ బెట్టింగ్.. 2000లో ఆన్ లైన్ బెట్టింగ్... 2020లో యాప్ ల ద్వారా జూదం..ఇలా అరచేతిలోకి వచ్చేసింది.. పేరు మారుతోంది తప్ప జూదం లక్ష్యం, ఉద్దేశం మాత్రం మారడం లేదు.. ఇందుకోసం అనేక యాప్లను అందుబాటులోకి తెచ్చి మరీ యువతను ఆకర్షిస్తుండటం గమనార్హం. వాటికి బానిసలై సొమ్ములు పోగొట్టుకోవడంతో పాటు.. కుటుంబాలకు, జనజీవనానికి దూరమవు తున్న వారు ఎందరో ఉన్నారు. ఓ దశలో ఆర్థికంగా చితికిపోయి ప్రాణాలు తీసుకుంటున్న ఉదంతాలూ కోకొల్లలు. ఇటీవల గంజాయి కేసులో పట్టుబడిన నిందితుల గురించి పోలీసులు ఆరా తీస్తే..
బెట్టింగ్ యాప్ల బారిన పడి సొమ్ముల కోసం గంజాయి అక్రమ రవాణా,దొంగతనాలకు దిగడం.. ఏటీఎంలో వద్దులను మోసగించి కార్డు మార్చి నగదు చోరీ చేయడం వంటి కార్యకలాపాలకు దిగినట్లు తేల్చారు.

విద్యార్థి దశే లక్ష్యంగా..

ప్రస్తుతం యువత బెట్టింగ్ యాప్ల కారణంగా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా జీవితాలను పూర్తిగా నాశనం చేసుకుంటున్నారు. పల్లెల నుంచి పట్టణాలు వరకు ఇది పాకుతోంది. విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొందరు అక్రమార్కులు ఈ తరహా జూదాన్ని నడిపిస్తుండగా.. మరికొందరు అట్టడుగు వర్గాలు, మధ్య ప్రజానీకాన్ని లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తుం డటం గమనార్హం. నిరక్షరాస్యుల నుంచి విద్యావంతుల వరకు అందరూ ఈ ఉచ్చులో చిక్కుకుం టుండటం గమనార్హం. ఇందులో రూ.1 పెడితే రూ.36 వస్తుందని నమ్మబలకడం.. ఆ తర్వాత రూ.వేలల్లో పెట్టుబడి పెట్టించి నిలువునా ముంచేయడం పరిపాటైంది. కడప జిల్లా వ్యాప్తంగా అనేక మంది ఈ తరహాలో నష్టపోగా.. ఇటీవల పలు కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో పోలీసులు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతున్నారు.

మాట వినడం లేదు..

- రంగనాయకులు, స్థానికులు

చదువుకున్న మా కుమారుడు రూ.6 లక్షలు వరకు యాప్ ద్వారా పోగొట్టుకున్నాడు. ఎంత చెప్పినా మాట వినడం లేదు. వద్దంటే బెదిరించే స్థాయికి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఎలా గోలా కట్టడి చేశాం.

యువతకు అవగాహన కల్పించాలి

- లింగప్ప, అర్బన్ సీఐ, జమ్మలమడుగు

యువతకు మాదక ద్రవ్యాలు ఎంత ప్రమాదము ఈ బెట్టింగ్ యాప్‌లు కూడా అంతే. వీటివల్ల చాలా నష్టపోతున్నారు. ఈ విషయాన్ని వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాలి. వారికి మోటివేషన్ తరగతులు నిర్వహిస్తే మేలు. యాప్‌లపై కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం.

మామిడి రైతు కుదేలు

- ప్రకృతి వైపరీత్యానికి భారీ నష్టం

విశాలాంధ్ర-గాలివీడు: మామిడికాయ కష్టమే మిగిల్చింది. గాలిదుమారంతో రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ప్రకృతి వైపరీత్యం ధరలను పడగొట్టింది. కర్షకుల పై కడగండ్లు కుమ్మరించింది. గాలివీడు మండలంలో వరి, వేరుశనగ తరువాత మామిడి సాగు అధికంగా ఉండటం విశేషం. శుక్రవారం సాయంకాలం వచ్చిన గాలీ వానకు పెద్దఎత్తున మామిడి కాయలు నేలరాలయి. గాలివానకు మా మిడి కాయలు నేలరా లడంతో రైతులు విలవిల లాడారు. ఈదురు గాలుల నూలివీడు, పూలుకుంట, అరవీడు, వెలిగళ్ళు, ఎగువగొట్టివీడు, తదితర గ్రామాల్లో మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లింది.ఈ ఏడాది మామిడి కాపు బాగానే ఉందని, పంట చేతికి వచ్చిన సమయంలో గాలులు తమను నట్టేట ముంచే శాయని రైతులు వాపో తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. పంట చేతికివచ్చే సమయంలో నేలపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.



ఎకరాకు వేలల్లో పెట్టుబడి..

ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు.

దిక్కుతోచని స్థితిలో ఉన్నాం..

- శ్రీకాంత్ రెడ్డి, గాలివీడు.

ఈ ఏడాది పెట్టుబడి అధికంగా పెట్టాం.10 యకరాల్లో మామిడి తోట సాగు చేశాను.ప్రతికూల వాతావరణం వల్ల కాపు తగ్గింది. మే నెలలో రావాల్సిన గాలి, దుమ్ము ఈనెల మొదటి వారంలోనే రావడంతో కోత కోయకుండానే కాయలు రాలిపోయాయి. దాదాపుగా రూ.4 నుండి రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లింది.ఉన్న కాయలు కోసినా కోత ఖర్చులు వచ్చేలా లేవు. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నాం. ప్రభుత్వం ఆదుకోవాలి.